క్లుప్తంగా

మెరుగైన వైద్య సేవలు అందించాలి

భువనగిరి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం మండలంలోని బొల్లేపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి అసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలిని సూచించారు. అంతకు ముందు ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. సాధారణ ప్రసవాల వివరాలను తెలుసుకుని ఆస్పత్రిలో ప్రసవం అయిన బాలింతతో ఫొన్‌లో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు అధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటుతో ఆరోగ్యం


పాఠశాల ఆవరణలో విత్తనాలు నాటిస్తున్న ఉపాధ్యాయులు

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటుతో ఆరోగ్యం చేకూరుతుందని ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మల జ్యోతి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్‌తో సోమవారం కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు విద్యార్థుల తల్లిదండ్రులు, రైతులుతో పలు రకాల కూరగాయలు, ఆకు కూరల విత్తనాలను నాటించారు. కిచెన్ గార్డెన్‌లో పాఠశాల మధ్యాహ్న భోజనానికి స్వచ్ఛమైన కూరగాయల లభించడంతో పాటు విద్యార్థులకు కూరగాయల సాగుపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతు నిపుణులు సూర్యరావు, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్. శ్రీనివాస రాజు, అశోక్, లక్ష్మారెడ్డి, శ్రీశైలం, శ్రీలత, నవనీత,లక్ష్మమ్మ, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

చౌటుప్పల్ : ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న యంత్ర పరికరాల కోసం రైతులు ఈ నెల 14వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ ముత్యాల నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, ఎరువులు వేసే యంత్రాలు, రోటోవేటర్లు, కేజీ వీల్స్, బండ్ ఫార్మర్, బ్రష్‌కట్టర్, కట్టలు కట్టే యంత్రం, పవర్ టిల్లర్, వంటి పరికరాలు కావల్సిన వారు భూమి పాస్‌పుస్తకం, ఆదార్ కార్డు జీరాక్స్, పాస్ ఫొటోతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు 50శాతం, ఓబీసీలకు 40శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. లక్ష రూపాయలకుపైగా ధర ఉన్న యంత్రాలను రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బొమ్మలరామారం : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సబ్సిడీపై అందజేయనున్న వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి దుర్గేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఈ నెల 8వ తేదీలోగా పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జత చేసి వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలన్నారు.

సంస్థాన్ నారాయణపురం: వ్యవసాయ యంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై అందజేసే యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏవో వర్షిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీ, ఎస్టీ మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, మహిళా రైతులకు 40శాతం సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్, ట్రాక్టర్ పనిముట్లు కావాల్సిన ట్రాక్టర్ ఆర్‌సీ, ఆధార్ కార్డు జీరాక్స్, ఒక ఫొటోతో ఈ నెల 5లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలు


అవగాహన కల్పిస్తున్న వైద్యులు

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్స్, ప్రసూతి, గైనకాలజీ విభాగం వైద్యులు తల్లిపాల ప్రాముఖ్యత, ప్రయోజనాలపై నర్సింగ్ అధికారులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అభిషేక్ జగదీషచందే, నితిన్ అశోక్‌జాన్ పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు సిద్ధాపురం, రహీంఖాన్‌పేట, పారుపల్లి, పల్లెపహడ్ గ్రామాల్లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు మేఘలత, శ్రీవాణి, ధనమ్మ, మంగమ్మ, కౌసర్‌భాను, సరోజన తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తిచేయాలి

- కలెక్టర్ హనుమంత రావు

చౌటుప్పల్ రూరల్: ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. సకాలంలో బిల్లులు బ్యాంకు ఖాతాలో జమా చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇళ్లు మంజూరైన వారు ఇప్పటికి నిర్మాణ పనులు మొదలు పెట్టకపోతే వారం రోజుల్లో వారి స్థానాల్లో అదే గ్రామంలో ఎవరు ఇళ్లు నిర్మాణం చేసుకుంటారో వారికి ఇస్తామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం సిమెంట్, స్టీల్, ఇటుక,ఇసుక తక్కువ ధరకు మాట్లాడి ఇప్పిస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. బేస్మెంట్ లెవల్ పూర్తి చేసిన వారికి రూ.లక్ష జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి,ఎంపిడిఓ సందీప్‌కుమార్,ఎంపీఓ అంజిరెడ్డి, గృహ నిర్మాణ డీఈ నాగేశ్వర్‌రావు ఏఈ రజీయోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ రూరల్ : ఎస్.లింగోటంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సంస్థాన్ నారాయణపురం : ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మండలంలోని గుడిమల్కాపురంలో జరుగుతన్న ఇందిరమ్మ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి పనుల వివరాలను తెలుసుకున్నారు. అధిక వడ్డీలకు రుణాలు తీసుకోవద్దని సూచించారు. సంఘబంధాలు, మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వలిగొండ : ఇందిరమ్మ ఇళ్ల పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం మండలంలోని నాగారంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడి పనుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశల వారీగా బిల్లులు ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంట్, స్టీలు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఏపీఓ యూన్సి, ఏపీఎం పరుశురాం పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి : ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పలువార్డుల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రభుత్వం లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఈ నెల 6లోపు పనులు ప్రారంభించాలని, లేనిపక్షంలో నోటీసులు జారీ చేసి మంజూరైన ఇళ్లను రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ రాజేశ్, వార్డు ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

ఆలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్ : ఆలేరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలేరు ఐదవ స్థానంలో ఉందని దానిని రెండవ స్థానానికి తీసుకొస్తామన్నారు. వారంలో రెండు రోజులు ఇందిరమ్మ ఇండ్ల పనులపై స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసారపు యాదగిరి గౌడ్, దుంబాల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, శిఖ ఉపేందర్, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఎరుకల హేమేందర్, పట్టణ అధ్యక్షులు బందారపు భిక్షపతి, తహసీల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీఓ నవీన్ కుమార్, ఎంపీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

యాదగిరిగుట్ట: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గంలోని 400 మందికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం పట్టణ కేంద్రంలో ఆయన అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మధార్ గౌడ్, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, భిక్షపతి, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్, బిట్టు హరీష్, మోహన్‌నాయక్, సాయిబాబా పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

భువనగిరి : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ శిల్పిని అన్నారు. సోమవారం పట్టణంలోని పాత మున్సిపాలిటీ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన భువనగిరి డివిజన్ పరిధిలోని 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించలన్నారు. వైద్య సేవల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో జ్ఞానేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేత

రామన్నపేట : మండలకేంద్రంలోని బాలుర వసతిగృహం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బెడ్‌షీట్లు, దుప్పట్లను సోమవారం సహాయ సాంఘిక సంక్షేమశాఖ అధికారి(ఎఎస్‌డబ్ల్యూఓ) భిక్షం పంపిణీ చేశారు. ఆయనవెంట వసతిగృహ అధికారి సుధాకర్ తదితరులు ఉన్నారు.

పుణ్యక్షేత్రంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం


గిరి ప్రదక్షిణ మార్గంలో పందుల గుంపు


గ్రీనరీ గార్డెన్‌లో పారుతున్న మురుగునీరు

- యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ మొదటి ఘాట్ రోడ్డు వద్ద గ్రీనరీ గార్డెన్‌లో పారుతున్న మురుగు
- గిరి ప్రదక్షిణ మార్గం, దీక్షాపరుల మండపంలో పందుల స్వైర విహారం
- ఇబ్బందులు పడుతున్న భక్తులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. కొండకు దిగువ ఉన్న మొదటి ఘాట్ రోడ్డులో భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేసిన గ్రీనరీ గార్డెన్‌లో మురుగు నీరు పారుతోంది. దీనికితోడు గిరి ప్రదక్షిణ మార్గంలో, భక్తులకు అన్నదానం నిర్వహించే దీక్షాపరుల మండపం వద్ద పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యంపై ఆలయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు. గిరి ప్రదక్షిణ మార్గంలో, దీక్షా పరుల సమీపంలో, లక్ష్మీ పుష్కరిణి వద్ద పందులు తిరగకుండా చర్య తీసుకోవాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

పందులను నివారించాలి



శ్రావణ మాసం కావడంతో ప్రతి రోజు గిరి ప్రదక్షిణ చేస్తున్నాం. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో గిరి ప్రదక్షిణ మార్గంలో పందులు స్వైర విహారం చేస్తూ భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. శ్రీస్వామి వారి పాదాల చెంత మేకలు, కోళ్లను కోస్తుండడంతో దుర్వాసన వస్తుంది. గిరి ప్రదక్షిణ చేసిన సంతృప్తి కలుగడం లేదు. ఆలయాధికారులు, పారిశుద్ధ్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, గిరి ప్రదక్షిణ మార్గంలో పందులు రాకుండా చూడాలని కోరుతున్నాం.

– ప్రశాంత్, స్థానిక భక్తుడు

ఇబ్బందులు పడుతున్నాం



ఆలయానికి ఆధ్యాత్మిక చింతన పొందేందుకు చాలా మంది భక్తులు వస్తున్నారు. శ్రీస్వామిని దర్శించుకునే ముందు చాలా మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేయడంతో పాటు, దర్శనం అనంతరం అన్నదానం స్వీకరిస్తారు. అయితే గిరి ప్రదక్షిణ మార్గంలో, అన్నదానం నిర్వహించే దీక్షపరుల మండపం వద్ద పందులు స్వైర విహారం చేస్తున్నాయి. మొదటి ఘాట్ రోడ్డులోని గ్రీనరీ వద్ద మురుగు నీరు పారుతుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

– బుచ్చిబాబు, భక్తుడు

ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలి : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో టైంపాస్ చేసే అధికారులు మునుగోడు నియోజకవర్గానికి అవసరంలేదన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను అధికారులకు సూచించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి ప్రస్తుత జనాభా లెక్కలకు అనుగుణంగా నీటిని సరఫరా చేయాలని సూచించారు. అలా జరగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏపీలింగోటం వద్ద నుంచి జరుగుతున్న 70ఎంఎల్‌డీ నీటి సరఫరా మునుగోడు నియోజకవర్గానికే పూర్తిగా కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు, గ్రామాల బోరు నీటిని వేర్వేరుగా సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, భగీరథ ఈఈలు కరుణాకర్, లక్ష్మీనారాయణ, శాంతికుమారి, డీఈలు దీన్‌దయాల్, సంపత్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మండల కేంద్రంలో క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ మండల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కర్నాటి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పులిపాటి చిరంజీవి, కార్యదర్శిగా సుంకి గణేష్, సహాయ కార్యదర్శిగా పున్న రామకృష్ణ, కోశాధికారిగా మసరం యాదగిరి, సభ్యులుగా బాష్పాల జగదీష్, గంజి రవి, రావుల ముత్యాలు, సలహాదారులుగా గోశిక స్వామి, తడక నర్సింహ, పున్న సత్యనారాయణ, పిల్లలమర్రి అశోక్, జిల్లా భిక్షం ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను పలువురు సత్కరించారు. జిల్లా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీనివాస్, భిక్షపతి, ఉప్పల లింగస్వామి, పాండు, కరుణాకర్, గణేష్, శంకర్ ఉన్నారు.

వాహనాల తనిఖీ


తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

రామన్నపేట : మండల కేంద్రంలో సోమవారం సీఐ ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, ఏఎస్ఐ సురేందర్ రావు, నరేష్, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు

రామన్నపేట : పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇళ్లు అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన ఆదిమల్ల ప్రతాప్–సుజాతల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో ఆయన తన సతీమణి పుష్పతో కలిసి హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారితో కలిసి కలిసి భోజనం చేశారు. అంతకు ముందు బాచుప్పల, సూరారం, తుర్కపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. ఇంద్రపాలనగరంలో వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భూక్యా నాయక్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న జగన్‌మోహన్, ఎండీ రెహన్, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్, కల్లూరి లింగస్వామి, జెట్టి బాలమల్లయ్య, దిండిగాల సత్తయ్య, చల్ల వెంకట్‌రెడ్డి, బొక్క పురుషోత్తంరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి మోతీలాల్, సహాయ సంచాలకులు ఇందిర ఉన్నారు.


ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే ఇళ్లను కేటాయింపులు మార్పులు, చేర్పులు ఉంటాయని చెప్పడం సరికాదన్నారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి మార్పులు చేసిన రానున్న రోజుల్లో అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి పోరాటం చేస్తామన్నారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ వద్ద చేస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తుందన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఇట్టబోయిన గోపాల్, పెంట నర్సింహ, ఖాజా అజీమోద్దీన్, తమ్మల పాండు, తాడేం రాజశేఖర్, తాడూరి భిక్షపతి, రఘునందన్,రమేష్, జహంగీర్, నాగరాజు, ఇస్మాయిల్ బుజీబ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బాధ్యతల స్వీకరణ

గుండాల : మండల ప్రత్యేకాధికారిగా హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ ఏడీ శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీఓ దేవేందర్ రావు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ బి.మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ తదితరుల ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

వలిగొండ : మండలంలోని పొద్దుటూరు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పలువురు గ్రామస్తులు సోమవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డికి, యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో అధికారులకు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చెన్నారం మల్లేశం,దుబ్బ లింగం, బత్తుల నర్సింహా, భీమరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

బొమ్మలరామారం : విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, భవిత పాఠశాలతో పాటు తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని కేజీబీవీ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సామాజిక అంశాలతో పాటు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై విద్యార్థులు అవగాహ న పెంచుకోవాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి స్టోర్ రూమ్‌ల పరిశీలించారు. కార్యక్రమంలో న్యాయవాది నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి

యాదగిరిగుట్ట రూరల్: మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో సోమవారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుంటిపల్లి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కౌన్సిల్ మెంబర్ గంధమల్ల మహేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్, శక్తికేంద్ర ఇంచార్జి అంకం ఉపేందర్, సిద్దులు, మాధవరెడ్డి, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, జహంగీర్, మహేందర్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు గూడే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా నాయకులు పోచం సోమయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు నాన్నుబోతు సైదులు, కొంపల్లి గణేష్, ప్రధాన కార్యదర్శి వేముల దశరథ, మండల ఉపాధ్యక్షులు సతీష్, ఆళ్ల శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి, నాయకులు బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సోమవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు పీసరి తిరుమలరెడ్డి, తండ కృష్ణ గౌడ్, చిర్ర రవీందర్, అనంతుల పాండు రంగారెడ్డి, గాజుల ప్రవీణ్, ఆలేటి నాగరాజు ఉన్నారు.


యాదగిరిగుట్ట రూరల్ : కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

అడ్డగూడూరు : మండల కేంద్రంలో సోమవారం ఇంటింటి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ మండల ఇన్‌చార్జ్ గౌరి శ్రీనివాస్ , బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, మండల కన్వీకర్ సోమిరెడ్డి నర్సిరెడ్డి, తుంగతుర్తి జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కురాకుల అరుణ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు గ్రామంలో సోమవారం రాత్రి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కరపత్రాలతో వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లెకాడి బస్వయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు మేకల చంద్రవాస్‌యాదవ్, వెంకటస్వామి, శ్రీధర్‌రెడ్డి, గంగదేవి జంగయ్య, భాను, వెంకటేశ్ పాల్గొన్నారు.

పారుపల్లిలో వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లిలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సోమవారం కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన సిలివేరు లింగస్వామి ఇటీవల మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లమల్ల కృష్ణారెడ్డి సహకారంతో సోమవారం మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చల్లమల్ల యువసేన అధ్యక్షుడు శ్రీరామోజు హరికుమార్, బోయ నర్సింహ, ఎల్లంకి నరేష్, శ్రీను, అనిల్ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామ పంచాయతీ కార్మికుడు దేవి నర్సింహులు ఇటీవల మృతి చెందాడు. సోమవారం పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.5వేలు అందజేశారు కార్యక్రమంలో మొర్రి యాకయ్య, ఎడ్ల రాము, కోయ కనకయ్య, మాచర్ల రాజయ్య, ఐలేని భిక్షపతి, బేగంపేట పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ కేంద్రాన్ని కొనసాగించాలని ధర్నా


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు, పింఛన్‌దారులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని దివ్యాంగుల కాలనీలో గల పింఛన్ కేంద్రాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పలువురు దివ్యాంగులు, పింఛన్ దారులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దండబోయిన అనిల్ యాదవ్ కాలనీకి చెందిన వికలాంగులు, పలువురు పింఛన్ దారులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు శివకుమార్, మాజీ కౌన్సిలర్ దండ హిమబిందు, అరుణ్‌కుమార్, హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదాలకు మేమెందుకు బలి కావాలి

– పంచాయతీ కార్యదర్శుల ఆవేదన

చౌటుప్పల్ రూరల్: అధికారుల తప్పిదాలకు మేమెందుకు బలికావాలని మండలానికి చెందిన పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లంబావి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, ధర్మాజీగూడెం ఇన్‌చార్జ్ కార్యదర్శిగా పని చేస్తున్న డి.రామకృష్ణను అధికారుల తప్పిదం కారణంగానే సస్పెండ్ అయ్యాడని తెలిపారు. మండలంలోని ధర్మాజీగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.భాగ్యలక్ష్మీ ఫిబ్రవరి 17 నుంచి సెలవుల్లో ఉందని..అప్పటి నుంచి ఆ గ్రామానికి ఎల్లంబావి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న డి.రామకృష్ణను ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శిగా నియమించారు. అప్పటి నుంచి రామకృష్ణ ఎల్లంబావి గ్రామంతో పాటు ధర్మాజీగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఎస్ఆర్ యాప్‌లో అటెండెన్స్‌లో లైవ్ ఫొటో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఎల్లంబావి గ్రామానికి వెళ్లి అక్కడ, ధర్మాజీగూడెం గ్రామానికి వెళ్లి అక్కడ తన లైవ్ ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. అయితే యాప్‌లో పేరు మాత్రం భాగ్యలక్ష్మి... ఫొటో మాత్రం రామకృష్ణది ఉందని డీఎస్ఆర్‌లో అధికారులు భాగ్యలక్ష్మి పేరు మార్చకుండా ఉండడం వల్లే రామకృష్ణ సస్పెండ్ కావాల్సి వచ్చిందని పంచాయతీ కార్యదర్శులు ఆరోపించారు.

ఎంపీఓ వివరణ..

ఎల్లంబావి కార్యదర్శిగా పని చేస్తు ధర్మాజీగూడెం కార్యదర్శిగా ఇన్‌చార్జ్ తీసుకున్న రామకృష్ణ డీఎస్ఆర్‌లో పేరు మార్చాలని తమని సంప్రదించలేదని ఎంపీఓ అంజిరెడ్డి తెలిపారు. కావాలని తనను టార్గెట్ చేసి కార్యదర్శులు రాజకీయం చేస్తూ సమస్యను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ఎంపీడీఓ, డీపీఓ పూర్తి సమాచారం ఇస్తానన్నారు.